జోన్-4పరిధిలో 15 ఫార్మసిస్ట్ ఉద్యోగాలు

రీజనల్ డైరెక్టర్ డాక్టర్.రామ గిడ్డయ్య...

విశాలాంధ్ర-కడప : ప్రాంతీయ సంచాలకులు, వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము, కడప జోన్-4 వారి పరిధిలోని 15 ఫార్మ సిస్ట్ ఉద్యోగ ములను కాంట్రాక్ట్ ప్రాతి పదికన భర్తీ చేయుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనది. ఈ ఉద్యోగ ములకు సంబంధించిన దరఖాస్తు నమూనా మరియు ఇతర వివరములు వెబ్ సైట్ నందు ఉంచడమైనది. అభ్యర్థులు దరఖాస్తును వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకొని భర్తీ చేసిన దరఖాస్తు తో పాటు నిర్దేశించిన దరఖాస్తు రుసుమును మరియు సంబంధించిన సర్టిఫికెట్లను జతపరిచి 04-01-2025 వ తేదీ నుండి 17-01-2025 వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల దరఖాస్తులను ప్రాంతీయ సంచాలకులు, వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయము, కడప నందు అందచేయవలసినదిగా డాక్టర్ బి. రామగిడ్డయ్య, ప్రాంతీయ సంచాలకులు, వైద్య మరియు ఆరోగ్య శాఖ, కడప జోన్-4 వారు కోరడమైనది. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిగణలోనికి తీసుకొనబడవు.

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 4, జనవరి 2025 8 పేజీలు

చెరువులకు జలకళ

25 ఏళ్ల నిరీక్షణకు తెర.. రైతుల్లో ఆనందం- చమర్తి కృషిని అభినందిస్తున్న నియోజకవర్గ ప్రజానీకం

నీటి ప్రవాహంతో పారుతున్న చెరువులకు చమర్తి జల హారతి

విశాలాంధ్ర -రాయచోటి: 25 ఏళ్ల నిరీక్షణకు పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు సహకారంతో తెర వీడి రైతన్నల కళ్ళల్లో ఆనందం వెదజల్లుతోంది. రాజంపేట నియోజకవర్గంలో భూగర్భ జలాలు అడుగంటిపోయిన తరుణంలో భారీ వర్షాల కారణంగా పీలేరు,పింఛా ప్రాజెక్టు, ఎగువ ప్రాంతాల నుండి చెయ్యేరు నదిలో నదిలో వృధాగా సముద్రంలో కలిసిపోతున్న నీటిని అధికారులను సమన్వయం చేసి గత నెల రోజుల నుండి చెరువులకు జల కళ అందించారు. శుక్రవారం రాజంపేట మండల పరిధిలోని ఉన్నటువంటి మన్నూరు, మదన గోపాలపురం, తాళ్లపాక చెరువులకు ఎన్నో ఏళ్లగా నామరూపం లేకుండా ఉన్నటువంటి చెరువులకు కాలువలను తవ్వించి చెరువులకు నీటిని అందించడంతో రైతుల ఆనందానికి అవధులు లేవు. చెరువులో నీరు చేరుతుండడంతో రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు ఆనందం వ్యక్తం చేస్తూ చెరువులను పరిశీలించి నీటి ప్రవాహాన్ని ప్రత్యక్షంగా వీక్షించి,గంగమ్మకు జల హారతిని ఇచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షే మం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అన్నారు. కూటమి ప్రభుత్వం రైతులకు సంక్షేమ ప్రభుత్వాన్ని అందజేస్తుందని చేతులు ద్వారా కార్యరూపం దాల్చి నిరూపించాడు. మంచి చేసే ప్రభుత్వం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉంటారని, అన్నమయ్య డ్యాం తెగిపోవడం వలన అనేక మంది రైతులు మీరందరి ఇబ్బంది పడుతున్నారని, అయితే మంచి చేసే ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రకృతి కూడా సహకరిస్తుంది అనడానికి ప్రస్తుతం చెరువుల్లో చేరుతున్న నీరే నిదర్శమని తెలియజేశారు. చెరువుల భద్రతకు, పటిష్టతకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తూ ఎక్కడ ఆక్రమణలు జరగకుండా ప్రత్యేక చర్యలు చేపడతామని, చెరువు ఆక్రమాలు ఎక్కడ ఉన్నా వాటిని తొలగించి రైతులకు నీరు అందించేలా ప్రతి చెరువును నీటితో నింపుతామని ఆయన తెలియజేశారు. ఇప్పటికే చాలా చెరువులు నీటితో కలకలాడుతున్నాయని, భవిష్యత్తులో కూడా కాలువలకు మరమ్మతులు చేసి, చెరువు కట్టలను పటిష్టం చేసి ప్రతి రైతుకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు. రాజంపేట పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు అనసూయమ్మ. టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రేవూరు వేణుగోపాల్. మైనార్టీ నాయకులు గుల్జార్ భాష. రామ్మోహన్ రాజు. తులసి నాగేంద్ర. ఆనంద్. ఎస్సీ నాయకులు రామ్మోహన్, టిడిపి నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

అప్పన్నకుంటలో అన్నీ ఆక్రమణలే

- ప్రభుత్వానికి నివేదికలు పంపుతాం

- ఏ ఈ ఈ నాగేంద్ర నాయక్

విశాలాంధ్ర -సుండుపల్లె : మండల కేంద్రంలోని నడిబొడ్డులో ఉంటున్న అప్పన్నకుంట కాలక్రమేనా భూములకు విలువ పెరగడంతో ఆక్రమణదారులు రోజురోజుకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకుంటూ వెళు తున్నారని బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు శుక్రవారం అప్పన్నకుంటలో డోన్ సర్వే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇరిగేషన్ ఇంజనీర్ తో పాటు మండల సచివాలయ సర్వేర్ కీర్తన తో పాటు విలేజ్ రెవెన్యూ అధికారులు బసయ్య,రమణాలు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అప్పన్న కుంట కటవతోపాటు చాలా భాగం ఆక్రములకు గురైందని గుర్తించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ జగదీశ్ స్వామి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మిద్దె పైనుంచి పడి భవన కార్మికుడు మృతి

విశాలాంధ్ర- మదనపల్లె : మిద్దె పైనుంచి పడి ఓ భవన కార్మికుడు మృత్యువాత పడ్డాడు. నిమ్మనపల్లె ఎస్సై తిప్పేస్వామి తెలిపిన వివరాల మేరకు.. మదనపల్లె మండలం, కట్టుబావి గొల్లపల్లి దళిత వాడకు చెందిన భవన కార్మికుడు వెంకటరమణ (40) నిమ్మనపల్లె మండలంలోని బండ్లపై గ్రామంలో నూతన ఇంటిని నిర్మించే కాంట్రాక్ట్ ఒప్పుకున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి పనులు చేస్తుండగా ప్రమాద వశాత్తు మిద్దె పైనుంచి కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన సమాచారం అందుకున్న నిమ్మనపల్లి పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం కోసం మదనపల్లె జిల్లా ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. కాగా మృతుడికి భార్య గంగాదేవి ఉంది. వెంకట్రమణ మృతితో కట్టు బావి గొల్లపల్లె దళితవాడలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

సంఘసంస్కర్త సావిత్రీభాయిపూలే

ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణారెడ్డి

విశాలాంధ్ర-కలసపాడు : దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా, సంఘసంస్కర్తగా సావిత్రీభాయి పూలే చేసిన సేవలు ఎనలేనివని ఎస్టీయు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పి.రమణా రెడ్డి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబులు పేర్కొన్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సంధర్భంగా పెండ్లిమర్రి దగ్గరలోని కస్తూరిబా బాలికల విద్యాలయం నందు సావిత్రీభాయిగారి చిత్రపటానికి పూల మాలతో నివాళులు అర్పించడంతో పాటు, ఎస్టీయు కలసపాడు మండలశాఖ పక్షాన మహిళా ఉపాధ్యాయినులను శాలువాలు, బహుమతులతో సత్కరిం చారు. తదనంతరం జరిగిన కార్యక్రమం లో రమణారెడ్డి, శేఖర్ బాబులు మాట్లాడుతూ, మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రీభాయి చేసిన సేవలకు గుర్తుగా ఆమె పుట్టిన రోజున జాతీయ మహిళా ఉపాధ్యాయదినోత్సవం జరుపుకోవడం సంతోషదాయకమన్నారు. అంతులేని వివక్షలను ఎదుర్కొంటూ ఆడపిల్లల చదువుల కోసం పోరాడిన మహాను భావు రాలు, మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రి బాయి పూలే అని కొనియాడారు. మండలశాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.వెంకటరెడ్డి, బి.ఎన్.వి.ప్రసాద్‌లు మాట్లాడుతూ బాలికల విద్యాభివృద్ధికోసం అహర్నిశలు కృషిచేస్తున్న కెజిబివి సిబ్బంది సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించకపోవడం అన్యాయమన్నారు. ఎస్ వోలు, సిఆర్టీలు, పిజిటీలు చాలీచాలని జీతాలతో ఉద్యోగభద్రత లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ప్రభుత్వం వెంటనే వారికి ఉద్యోగ భద్రత కల్పించి, ఎంటిఎస్ వర్తింప జేయాలన్నారు. అదే విధంగా మహిళా వార్డన్ ను నియమించాలని, నైట్ వాచ్ మెన్‌లను ఏర్పాటు చేయాలని, కాస్మొటిక్ ఛార్జీలు, భోజన ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు సీనియర్ నాయకుడు కస్తూరి శ్రీనివాసులు, స్పెషల్ ఆఫీసర్ రెడ్డిజ్యోతి, కెజిబివి కమిటీ జిల్లాకన్వీనర్ బేబి సరోజ, పాల్గొన్నారు.

దోమల నియంత్రణ - మనందరి బాధ్యత

విశాలాంధ్ర-తొండూరు: దోమల నియంత్రణ మనందరి బాధ్యతని మలేరియా సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం సంత కొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని యాదవారిపల్లెలో శుక్రవారం ఇంటింటా ఫివర్ సర్వే, లార్వా సర్వే నిర్వహించి, నిల్వలున్న నీటిలో అబేట్ పిచికారి చేసి, ప్రజలకు మలేరియా, డెంగ్యూ వ్యాధుల గురించి అవగాహన కల్పించడమైనది. ఈ కార్యక్రమములో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య మాట్లాడుతూ ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామాన్ని సందర్శించి జ్వరం ఉన్న వారికి రక్తపుతలు సేకరించి వారానికి రెండు సార్లు ల్యాబ్ అందజేయాలని, ప్రతి శుక్రవారం తప్పని సరిగా డ్రైడే పాటించాలన్నారు., ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని, ప్రజలకు ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే దగ్గరలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు చేయించు కోవాలని సిద్దయ్య తెలిపారు.. ఆరోగ్య విస్తరణ అధికారి సుబ్రమణ్యం మాట్లాడుతూ నీటి తొట్లు, నీటి డ్రమ్ములు పై మూతలు ఉంచాలని, దోమకాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని, దోమ కాటు వలన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వస్తాయి కాబట్టి జాగ్రత్తలు పాటించాలన్నారు.ఈ కార్యకమములో యం. ఎల్. హెచ్.పి./సి. హెచ్.ఓ. నందీశ్వర రెడ్డి, ఆరోగ్య కార్యకర్త లక్ష్మీదేవి. ఆశా కార్యకర్త వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి పెంపుపై హర్షం

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రతి ఏటా రైతులకు కేంద్ర ప్రభుత్వం అందజేస్తున్న పిఎమ్ కిసాన్ సమ్మాన్ నిధి పెంపుపై బిజెపి హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ మాట్లాడుతూ పిఎమ్ కిసాన్ పథకం ద్వారా ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అందించే మొత్తం 6000నుండి 10000వరకు పెంచడం హర్షనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం 2019 నుంచి రైతులకు కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా ఎలాంటి అవినీతి జరగకుండా నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతోం దన్నారు. కేంద్ర క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు అలాగే పంటల బీమా పథకమైన ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజనను మరింతగా మెరుగు పరచాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ పథకం రైతుల జీవితాల్లో గణనీయమైన మార్పు తెచ్చిందన్న కేంద్రం.. కేటాయింపులను రూ.69,515 కోట్లకు పెంచుతూ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు.అలాగే, 50 కిలోల డీఏపీ ఎరువుల బస్తాను రూ.1,350 చొప్పున రైతులకు అందజేసేందుకు రూ.3,850 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని పొడిగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ రైతు సంక్షేమమే ధ్యేయం పని చేస్తూ 2025లో రైతులకు కానుకగా ఇవ్వనున్నారని తెలిపారు.

భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-బద్వేలు : ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి బోర్డును పునఃప్రారంభించాలని ఏఐటి యుసి బద్వేల్ పట్టణ సమితి ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ మండలి బోర్డును పున ప్రారంభించాలని మొదటి సంతకం సంక్షేమ బోర్డ్ ఫైల్ మీద పెడతానని హామీ ఇచ్చి 6 నెలలు గడిచిపోయిన కూటమి ప్రభుత్వం స్పందించడం లేదని ప్రతినెల మంత్రివర్గ సమావేశాలు నిర్వహిస్తున్నారే కాని ఆచరణలో లేదన్నారు. భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం ఈనెల 6వ తేదీన జరిగే నిరసన దీక్షను జయప్రదం చేయాలని కార్మికులందరూ కడప కలెక్టరేట్ కార్యాలయం చేరుకోవాలని వారు కార్మికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ కార్మికులు నరసయ్య సురేష్ సురేంద్ర నరసింహులు తదితర కార్మికులు పాల్గొన్నారు.

ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలి: వైసీపీ

విశాలాంధ్ర-పులివెందుల: వైసీపీ ప్రభుత్వం తరహాలో ప్రతి వినియోగదారుడి ఇంటి వద్దనే రేషన్ పంపిణీ చేయాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు చొరవ చూపాల్సిందిగా శుక్రవారం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో చిన్నయ్యకు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇంటి ఇంటి కి రేషన్ పంపిణీ కార్యక్రమం" ను ప్రస్తుత ప్రభుత్వం కుడా కొనసాగి స్తోందన్నారు. అయితే మన పులివెందుల పట్టణంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఎమ్ డియు వెహికల్స్ ద్వారా రేషన్ పంపిణీ చేయకుండా వెహికల్స్ కు సంబంధించిన ఆపరేటర్లను కొంత మంది వ్యక్తులు బెదిరించి రేషన్ డీలర్ల ఇంటి దగ్గర ఎమ్ డియు వెహికల్ ఆపరేటర్లను తమ బయోమెట్రిక్ పరికరాలు ఉపయోగించి ప్రజలకు రేషన్ పంపిణీ చేస్తున్నారన్నారు. దీని వలన ప్రజలకు రేషన్ పంపిణి సరిగ్గ జరగక పోగా అనేక అక్రమాలకు నెలవుగా మారిందన్నారు.. దీని పై ప్రజల నుంచి అనేక ఫిర్యాదులు విన తులు మా దృష్టికి రావ దం జరిగిందన్నారు. వెహికల్స్‌కు స్టాక్ ఇవ్వ కుండా ప్రభుత్వ నిబంధ నలు తుంగలో తొక్కుతూ ప్రజా పంపిణీ వ్యవస్థకు ఆటంకం కలిగిస్తున్న వారిపై, చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు., అదేవిధంగా గతంలో మాదిరిగా " ఇంటి ఇంటికి రేషన్ పంపిణీ కార్యక్రమా న్ని కొనసాగించాలని ఆర్డీఓను కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో మునిసి పల్ ఛైర్మెన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ చిన్నప్ప, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, నూర్ బాషా ప్రెసిడెంట్ రసూల్, జే సి యస్ ఇంఛార్జి లు పార్నపల్లి కిషోర్, చంద్రమౌళి, కౌన్సిలర్ లు మూలి మహేష్ రెడ్డి, కో అప్షన్ చంద్రమౌళి సంపత్, ఫక్రుద్దీన్,గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతూ వినతి

విశాలాంధ్ర-కడప రూరల్ : షెడ్యూల్ కులాలలోని ఉప వర్గీకరణ పై విజ్ఞప్తులను స్వీకరించి విచారణ చేయడానికి ప్రభుత్వం నియమించిన ఏక సభ్య కమీషన్ రాజీవ్ రంజన్ మిశ్రాకు శుక్రవారం కలెక్టరేట్ సభా భవనంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శికె మునెయ్య. జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు. గోవింద్. ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా షెడ్యూల్ కులాలకు ఇచ్చిన 15% రిజర్వేషన్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 1956 నుండి నేటి వరకు ఎస్సీ లోని 59 కులాలకు అందవలసిన రిజర్వేషన్లు కేవలం కొన్ని కులాలకు మాత్రమే లబ్ది చేకూరుస్తుందని ఎస్సీలోని ఉప కులాలు ఇతర కులాలు రిజర్వేషన్ ఫలాలు అందక వెనుకబడి తనానికి కారణమైందని అనేక పోరాటాలు జరుగుతున్న నేపథ్యంలో 2024 ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ఏడు మంది సభ్యులతో కూడిన సుప్రీం న్యాయ ధర్మాసనం ఎస్సీలను ఏబిసిడి గ్రూపులుగా వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉందని తీర్పునిచ్చింది. ఎస్సీ వర్గీకరణ చర్యలు చేపట్టేలా వచ్చినా కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా అందరి అభిప్రాయాలు తీసుకుని త్వరగా ఎస్సి వర్గీకరణ చేసి ఎస్సీలోని ఉప కులాలకు రిజర్వేషన్ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి భావిస్తున్నది అందుకే సి వర్గీకరణకు మద్దతుగా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.

ముక్కోటి ఏకాదశికి ఆహ్వానం

విశాలాంధ్ర-రామాపురం : మండలం, బండపల్లి గ్రామం, కుంభరాయినికొండ, శ్రీ మహావిష్ణువు దేవాలయం నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా జనవరి 9 నుంచి 11వ తేదీ వరకు జరిగే సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతములు, సుదర్శన యాగం, చండీయాగం, చక్రస్నానం, కల్యాణ మహోత్సవాలకు హాజరుకావాలని రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారికి శుక్రవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆలయ నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు దేవుని కార్యక్రమాలకు తప్పకుండా హాజరవుతానని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు సురేష్ రెడ్డి సరస్వతి పల్లి సర్పంచ్ మునీర్ భాష అన్నయ్య టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాన ప్రదాతలు - మహిళా ఉపాధ్యాయులు: జెవివి

విశాలాంధ్ర-పులివెందుల: మహిళా ఉపాధ్య యులు జ్ఞాన ప్రదాతలని జనవిజ్ఞానవేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా పేర్కొన్నారు. జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ అఆలు నేర్పించిన దగ్గర నుంచి విద్యాభ్యాసం పూర్తయ్యే వరకు పాఠం చెప్పిన ప్రతి ఒక్కరూ గురువే అన్నారు. గురువంటే మార్గదర్శి గైడ్ అని ఓ వ్యక్తిని జీవయానంలో ఉన్నత స్థానంలో నిలబెట్టడానికి అక్షరాలు దిద్దించి వెన్నంటి ఉంటూ అభివృద్ధికి దోహదపడేవారు ఆచార్యులన్నారు. వీరిలో మహిళా ఉపాధ్యాయులు పాత్ర అమోఘమైనదని, అనిర్వచ నీయమైనదన్నారు. భారతదేశంలో గురు వంటే ఎలా ఉండాలో శిష్యులపై ఎలాంటి ముద్ర వేయాలో సర్వేపల్లి రాధాకృష్ణ, సావిత్రిబాయి పూలేలు ఆచరించి చూపారన్నారు. సమాజంలో గురువలంటే తొలుత వారే గుర్తుకు వస్తారన్నారు. ముఖ్యంగా నాటి కాలంలో అనేక ఒడుదుడుకులను, నిర్భంధాన్ని, వివక్షతను ఎదుర్కొని కడదాకా నిలిచారని, అందుకే సావిత్రిబాయిపూలే ఆమె పుట్టినరోజుకు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా యావత్తు దేశం జరుపుకుంటోందన్నారు. దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రకెక్కారన్నారు. తొలి మహిళా పాఠశాలను ప్రారంభించిన ఆమె గొప్ప విద్యాబోధన చేశారని తెలిపారు. నాటి కాలంలో మహిళా విద్య గురించి ఎంతో తపించారన్నారు. దళితవర్గంలో పుట్టి తీవ్ర నిర్భంధాన్ని ఎదుర్కొని బ్రిటిష్ వారి కాలంలో మహిళలహక్కుల కోసం పోరాడని తెలిపారు. ప్రముఖ సంఘసేవకుడు జ్యోతిరావు పూలే భార్యగా సమాజ సేవలో పాలు పంచుకున్నారని తెలిపారు. స్త్రీ విద్యావ్యాప్తికి కృషి చేసిన ఆమెకు చివరకు బ్రిటిష్ ప్రభుత్వమే ఘనంగా సత్కరించడం గొప్ప విషయమన్నారు. ప్రతి మహిళా సావిత్రిబాయిపూలేను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా రితేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితీష్ కుమార్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం తెలుగుదేశం పార్టీ నాయకులు జీవి సుబ్బారెడ్డిఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసిన అనంతరం చెన్నంపల్లి యువత ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు. ఆనంద నిరాశ్రయుల ఆశ్రమం నందు వృద్ధులకు భోజనాలు స్వీట్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ యువ నాయకునిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన రితీష్ కుమార్ రెడ్డి టిడిపి నియోజకవర్గ సమన్వయకర్తగా ఎదిగారని రాబోవు రోజుల్లో మరింత రాజకీయంగా అభివృద్ధి చెంది ఎన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని కోరుకుంటున్నామన్నారు.జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ ప్రజలందరికీ ఆశీస్సులు ఆయన పైన ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు తెలుగు యువత నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేలు పట్టణములోని భగత్ సింగ్ నగర్ లో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ సమితి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి విజయ మాట్లాడుతూ బాలికల కోసం పూణే లో జ్యోతిరావ్ స్థాపించిన పాఠశాలలో పనిచేయడానికి ఎవరూ ముందుకు రాని పరిస్థితుల్లో తన భర్త వద్ద చదువు నేర్చుకొని ఆ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేసి ఆధునిక భారతదేశంలోనే ప్రప్రథమ మహిళా ఉపాధ్యాయినిగా పేరుగాంచిన స్త్రీ విద్యాదాత సావిత్రిబాయి పూలే జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్రం లో లాగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోనే కాకుండా భారతదేశం లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని కోరారు. ఉమా లక్ష్మీదేవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హైందవ శంఖరాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - రామాపురం : ఈనెల 5వ తేదీన విజయవాడ గన్నవరం విమానాశ్రయం కేసరపల్లి లైలా గ్రీన్ మెడోస్ వద్ద నిర్వహించే హైందవ శంకరానికి లక్షలాదిగా హిందూ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నమయ్య జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు వీరారెడ్డి పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ హిందువుల మనోభావాలను సమస్యలను గుర్తించాలన్న లక్ష్యంతో తలపెట్టిన హైందవ శంకరావాన్ని లక్షలాదిగా హిందూ సోదరులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

పవిత్ర మక్కా యాత్ర చేయడం ఎంతో అదృష్టం

విశాలాంధ్ర – జమ్మలమడుగు : ముస్లింలు జీవితంలో ఒక్కసారి అయినా పవిత్ర మక్కా యాత్ర చేయడం ఎంతో అదృష్టమని ఈ యాత్రలో ఎంతో పవిత్రంగా ఉండి అల్లాహ్ ను స్మరించుకుంటూ ఉమ్రా యాత్ర (పవిత్ర మక్కా యాత్ర) నిర్వహించాలని జమ్మలమడుగు జామియా మసీదు పీఠాధిపతి సయ్యద్ షా సాదిక్ పాషా ఖాద్రి పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం జామియా మసీదులో జుమ్మా నమాజు అనంతరం జామియా మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు ముస్లిం సోదరులు పీఠాధిపతి మక్కా యాత్రకు వెళుతున్న సందర్భంగా ఆయనను కాశ్మీరు శాలువాలు, పూల దండలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. అనంతరం మక్కాయాత్ర చేయడం వల్ల లభించే పుణ్యఫలాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జామియా మసీదు అభివృద్ధి కమిటీ సభ్యులు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

విశాలాంధ్ర– సిద్ధవటం : కడప చెన్నై జాతీయ రహదారి కనుములోపల్లి వద్ద శుక్రవారం తెల్లవారు జాముున కారు, కల్వర్టును ఢీకొనడంతో నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాల య్యాయి. సిద్ధవటం పోలీసులు చెప్పిన కథను మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని, కడప చెన్నై జాతీయ రహదారి కనుమలో పల్లి వద్ద శుక్రవారం తెల్లవారుజామున 2:30 కు తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని తిరుగు ప్రయా ణంలో కారు డ్రైవర్ నిద్రమత్తులో స్పీడును కంట్రోల్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కల్వర్టును ఢి కొట్టడంతో కారులోప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులకు స్వల్ప గాయాలయాయని గాయపడిన వ్యక్తులు నాగరాజు(70) రమేష్(55) రామారావు(57) దుర్గారావు(55) ఈస్ట్ గోదావరి జిల్లా ఏలూరు ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించామని హైవే పెట్రోల్ పోలీసులు108 వాహనంలో రిమ్స్ తరలించారు.

సావిత్రిబాయిపూలే జన్మదినమే మహిళా ఉపాధ్యాయదినోత్సవం

విశాలాంధ్ర– సుండుపల్లి: తిమ్మసముద్రం పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు ఆరిపుల్లా మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా పాఠశాల ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి సందర్భంగా మహిళ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటు న్నామని అన్నారు,బాలికల విద్య కోసం పోరాడి భారతదేశంలో విప్లవాన్ని రేకెత్తించిన ఒక అద్భుతమైన మహిళ సావిత్రిబాయి పూలేని స్మరించుకుని గౌరవించు కోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఖతీబు ద్దీన్,సలీం,మణికంఠ ప్రసాద్, కరీమున్నిస, శ్రీదేవి,పద్మలత, గౌసియా బేగం, పాల్గొన్నారు.

యువకులకు క్రికెట్ టోర్నమెంట్

విశాలాంధ్ర –బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని నంది పల్లె గ్రామ సమీపంలోని గొల్లపల్లిలో యువకులకు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వయించడం జరుగుతుందని మైదుకూరు నియోజకవర్గం శాసన సభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ వారి సహకారంతో టీడీపీయువ నాయకులు కానాల మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెం ట్ను ఈనెల ఎనిమిదో తేదీ నుండి ప్రారంభం జరుగుతా యని సంక్రాంతి పండుగ పర్వదినాన సందర్భంగా యువకులకు క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు ఎవరైనా క్రికెట్లో పాల్గొన్న వారు ఎంట్రీ ఫీజు 1500 చెల్లించి ఈనెల 7వ తేదీన నమోదు చేసుకోవాలని కోఆర్డినేటర్ వినయ్ నాయుడు శివారెడ్డి, సంప్రదించే మొబైల్ నెంబర్లు 7702111002, 9010220449, క్రికెట్ జట్టు పేర్లు నమోదు చేయించుకోవచ్చని మొదటి బహుమతి రూ.50 వేల , రెండో బహుమతి రూ.30 వేలు, మూడో బహుమతి రూ. 10 వేలు నగదు రూపంగా అందించడం నంది పల్లె ఎస్ జి పి గ్రౌండ్ లో ఉంటుందన్నారు.క్రికెట్ బాగా ఆడిన వారికి 1116 ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు.

తల్లులను,బడిపిల్లలను, రైతన్నలను మోసగించడం భావ్యంకాదు: తులసిరెడ్డి

విశాలాంధ్ర–వేంపల్లి: రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం తల్లులను, బడి పిల్లలను, రైతన్నలను మోసగించడం భావ్యం కాదని మాజీ రాజ్య సభ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికలలో టిడిపి కూటమి అధికారంలోకి వచ్చే దానికి ప్రధాన కారణం సూపర్ సిక్స్ హామీలు. అందులో ప్రధానమైనది తల్లికి వందనం పథకమన్నారు. ఈ పథకం కింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15 వేలు అందిస్తామని హామీ నిచ్చారన్నారు. రాష్ట్రంలో 45 లక్షల మంది తల్లులు, 83 లక్షల మంది బడి పిల్లలు ఉన్నారని తెలిపారు. ఏడాదికి రూ 12,450 కోట్లు ఇవ్వాలని, ఇంత వరకు పైసా ఇవ్వలేదన్నారు. ఈ సంవత్సరం ఇవ్వ లేము.వచ్చే ఏడాది నుంచిఇవ్వాలని గురువారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించిందంటే ఈ నిర్ణయం మాట తప్పడమే అవుతుందన్నారు. తల్లులను,బడి పిల్లలను మోసం చేయడమే అవుతుందన్నారు. తల్లికి వందనం కాదు – తల్లికి మోసం తల్లికి వందనం నిల్ – తండ్రికి ఇంధనం ఫుల్ అన్నట్లుందన్నారు. అన్న దాత సుఖీ భవ పథకం క్రింద ప్రతి రైతుకు ఏటా రూ 20,000 ఆర్థిక సాయం చేస్తామని టిడిపి కూటమి ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొందని, ఇప్పటివరకు పైసా సహాయం చేయలేదు.ప్రభుత్వ వాలకం చూస్తుంటే ఈ సంవత్సరంలో ఈ పథకానికి చేతులు ఎత్తేసినట్లుగా కనిపిస్తోందన్నారు. రాష్ట్రంలో 53.52 లక్షల రైతు కుటుంబాలు వున్నాయి. వీళ్ళందరికీ మోసం చేసినట్లే నన్నారు. ప్రభుత్వం పునరాలోచించి మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా తల్లికి వందనం,అన్నదాత సుఖీ భవ పథకాలను ఈ ఆర్థిక సంవత్సరం లోనే అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు (డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, బాబు, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్నవెంకటేష్, మహబూబ్ బాషా,రమణ, నాగరాజు,వినయ్,రవి,వేమా రాజా, మధార్, వేమయ్య, బద్రి, సుబ్బరాయుడు,వినయ్ పాల్గొన్నారు.

ప్రతి అర్జీకి పరిష్కారం చూపుతాం: తహసిల్దార్

విశాలాంధ్ర–సంబేపల్లె: రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపుతామని తహసిల్దార్ వెంకటేష్ తెలి పారు. రెవెన్యూ సదస్సులో భాగంగా శుక్రవారం గురి గింజకుంట సచివాలయంలో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసమే ఏర్పాటు చేసిందని ఈ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూ సమస్యలు, దారి సమస్యల పై అర్జీలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. తక్షణమే పరిష్కరించే సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తామని మిగిలిన అర్జీలను పరిశీలించి ప్రతి ఒక్క అర్జీకి పరిష్కార మార్గం చూపుతామన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రధానంగా భూ అక్రమాలను, 22ఎ భూముల అక్రమాలతో పాటు, పలు రెవెన్యూ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి ఆన్లైన్ చేయడంతో పాటు నిర్ణీత గడువులోగా సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో శాశ్వత భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన అర్జులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్పెషలాఫీసర్ వెంకటరత్నం, ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి ఆర్ఐ రవికుమార్ వీఆర్వో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రితీష్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర– అట్లూరు: బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి అని తాతకు తగ్గ మనవడిగా దివంగత మంత్రి వీరా రెడ్డి ఆశయాలకు గొప్ప వారసుడిగా బద్వేల్ నియోజ కవర్గం ప్రజలతో కీర్తింపబడుతున్నారని అట్లూరు మండలం ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య అన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్ద దళిత కాలనీ కుంభగిరి ఎస్ వెంకటాపురం కాలనీ పార్టీ కార్యాలయంలోబద్వేల్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ప్రజా నాయకుడు, అట్లూరు మండలం ప్రముఖ క్రియాశీల నాయకులు శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకుడు రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు వారి సహకారంతో బద్వేల్ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డిపుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయాల్లోకి అడుగుపెట్టిన పుష్కర కాలంలోనే నియోజకవర్గ సమన్వయకర్త స్థాయికి ఎదిగి యువ నాయకుడు రితీష్ రెడ్డి క్రమశిక్షణ మనందరికీ ఆదర్శనీయమని తెలిపారు. కరోనా మహమ్మా రి ప్రజల ప్రాణాలను హరిస్తున్న సమయంలో వీరు అందించిన సేవలు మూడో కంటికి కూడా తెలియదని చెప్పారు. శ్రీ బుజి వేముల వీరారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు విద్యను, పేదలకు ఆహారం పంపిణీ ఏర్పాట్లు సేవాగుణం తృతీయ సొంతమన్నారు. అనంతరం 20 కేజీల భారీ కేక్ కట్ చేసి కూటమి నేతలుఒకరికొకరు తినిపించుకుని రితీష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుమారు 1000 మందికి రుచికరమైన భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో వరికుంట సర్పంచ్ రమణ, కూటమి నాయకులు లక్కిరెడ్డి నారాయణరెడ్డి, రఘురాం రెడ్డి, పోతిరెడ్డికృష్ణారెడ్డి, బోవిల్ల అప్పి రెడ్డి గారి నరసింహరెడ్డి ,యువ నాయకుడు గురు ప్రసాద్ రెడ్డి, మద్దిక పుల్లారెడ్డి, కోడి కొత్తల శివ, మరో యువ నాయకుడు కోటపాటి పెంచలయ్య, చందువాయి పరశురాముడు, పాల చించిరెడ్డి, నవీన్ రెడ్డి, మల్లెం కొండయ్య, వేణు, మట్లీ ఈశ్వర్ రెడ్డి,పోతపి నరసింహ, కాసల టైలర్ ఐవారయ్య, ఎల్లయ్య తదితర నేతలు పాల్గొన్నారు.

20వేల మొక్కలను నాటడమే లక్ష్యం

విశాలాంధ్ర– సిద్ధవటం : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కడప జిల్లా అటవీ శాఖ అధికారి సూచనలతో సిద్ధోటం మండలంలో 20 వేల మొక్కలను నాటాలనే లక్ష్యంగా నర్సరీ ఏర్పాటు చేస్తున్నామని ఫారెస్ట్ రేంజ్ అధికారి కళావతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ వాతావరణం కాలుష్యాన్ని నియంత్రించేందుకు మొక్కలు పెంచే కార్యక్రమం చేపడుతున్నామని పెంచిన మొక్కలను ప్రజలకు అందిస్తామన్నారు. మొక్కలను పెంచి పోషించడం వలన సమృద్ధిగా వర్షాలు పడతాయని పంట పొలాలు పచ్చగా ఉంటాయన్నారు. వర్షాల కారణంగా భూమి సారవంతం అవుతుందని వేసిన పంటలు అధిక దిగుబడులను సాధించడం జరుగుతుందని దీంతో రైతులు మంచి లాభాలు సాధించవచ్చు అన్నారు.

ప్రమాదం అంచున పారిశుద్ధ్య కార్మికులు

విశాలాంధ్ర– మదనపల్లె : మదనపల్లె జిల్లా ఆస్పత్రి ఆవరణలో ప్రమాదం అంచున పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తున్నారు. ఆస్పత్రి ఆవరణలో 11కెవి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఉంది. లోనికి ఎవ్వరికి అనుమతి ఉండదు. అలాంటి చోట విద్యుత్ సరఫరా నిలిపి వేయకుండానే గడ్డి, ముళ్ళ చెట్లు తొలగించడానికి శుక్రవారం మహిళా పారిశుద్ధ్య కార్మికులను లోనికి పంపి పని చేయించారు. జరగరానిది జరిగితే భారీగా ప్రాణనష్టం జరిగే అవకాశం ఉంది. ఆ ప్రదేశానికి అమాయక పారిశుద్ధ్య కార్మిక మహిళల్ని పంపి పని చేయించడంతో గమనించిన పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విలువైన ప్రాణాల్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని, నిర్లక్ష్యం పనికిరాదని విమర్శలు చేస్తున్నారు. పారిశుద్ధ్య కార్మిక విభాగ పెద్దలు గమనించి ప్రమాదం లేని చోట పనులు చేయించుకోవాల్సి ఉంది.

రైతు పరిస్థితి విషమం

విశాలాంధ్ర–మదనపల్లె : మిద్దె పైనుంచి పడిన ఓ రైతు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం వాల్మీకిపురం మండలంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం మేరకు.. వాల్మీకిపురం పట్టణంలోని కుమ్మరవీధికి చెందిన రైతు రెడ్డిప్రసాద్ (55) మిద్దెపై ఉన్న వాటర్ ట్యాంకులో వృధాగా పోతున్న నీటిని ఆపేందుకు పైకి ఎక్కాడు. ప్రమాద వశాత్తు అక్కడి నుండి కింద పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన కుటుంబీకులు క్షతగాత్రుడిని మదనపల్లె జిల్లా ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతి రుయాకు రెఫర్ చేశారు.

ముగిసిన రెవెన్యూ సదస్సులు

సమస్యలపై రైతన్నల వినతులు -మండలంలో 137 అర్జీలు

45 రోజుల్లో సమస్యలకు పరిష్కారం

విశాలాంధ్ర- యర్రగుంట్ల : సర్వత్రా భూ వివాదాలు ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం వాటి పరిష్కారానికి వీలుగా గత నెల 6వ తేదీ నుండి ప్రారంభించిన రెవెన్యూ సదస్సులు ఎర్రగుంట్ల మండలంలో శుక్రవారం ముగిశాయి. మండల వ్యాప్తంగా రైతులు తమ భూ సమస్యలు పరిష్కరించాలని వినతి చేశారు. ఆ మేరకు 137 మందికి సంబంధించిన అర్జీలను అధికారులు స్వీకరించారు. వీటికి 45 రోజుల్లోపు సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపేందుకు రెవెన్యూ అధికారులు కృషి చేయనున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆయా గ్రామాల్లో మండల తాహసీల్దార్ శోభన్‌బాబు సారధ్యంలో సదస్సులు నిర్వహించి రైతన్నల మొరలను ఆలకించారు. వీటికి శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టి భవిష్యత్‌లో కూడా సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోనున్నారు. చివరి రోజు శుక్రవారం అనకాపల్లి పార్లమెంటు సభ్యులు సి.ఎం.రమేష్‌నాయుడు స్వగ్రామమైన పొట్లదుర్తిలో జరిగిన సదస్సులో మండల తాహసీల్దార్ శోభన్‌బాబు, డిప్యూటీ తాహసీల్దార్ యామిని, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశోక్, సర్వేయర్ లక్ష్మీప్రసన్నతో పాటు తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సురేష్‌నాయుడు, గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

చదివే జీవిత ఉన్నత మార్గం:ఎమ్మెల్యే షాజహాన్ బాషా

సావిత్రిబాయి పూలే 194వ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే ఉద్ఘాటన

విశాలాంధ్ర-మదనపల్లె: చదివే జీవిత ఉన్నత మార్గమని శాసనసభ్యులు షాజహాన్ భాష అన్నారు. సావిత్రి బాయి 194 జయంతి ఉత్సవాలలో భాగంగా బహుజన సేన ఆధ్వర్యంలో మదనపల్లి లోని మహిళా డిగ్రీ కళాశాల యందు సావిత్రిబాయి పూలే స్మారక పురస్కారాల కార్యక్రమం చందు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే షాజహాన్ బాషా, డీఎస్పీ కొండయ్య నాయుడు, కమిషనర్ ప్రమీల, విజయభారతి విద్యాసంస్థల అధినేత సేతు సారు, వాయల్పాడు ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువే జీవితం ఉన్నత మార్గమని, సావిత్రిబాయి పూలే గారి జీవితమే ప్రతి ఒక్కరికి ఆదర్శమని వీరు తెలియజేశారు. దేశంలో ఆనాటి కుల దృహంకార పరిస్థితులలో. స్త్రీలు చదువుకోవడం గగనమైన కష్ట కాలంలో.. జ్యోతిరావు పూలే సహకారంతో సావిత్రిబాయి పూలే చదువుకొని ఉపాధ్యాయురాలుగా ఎదగడం... మనందరికీ నేటి తరానికి ఆదర్శమని కొనియాడారు. అలాగే మొదట ముఖ్య అతిథులు అందరూ సావిత్రిబాయి పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళి అర్పించారు. తదుపరి సావిత్రిబాయి పూలే గురించి పాటలు.. మాటలు విద్యార్థులు పలికారు. అనంతరం ప్రభుత్వ ప్రభుత్వఏతర సంస్థల్లో పనిచేస్తున్న మహిళామూర్తులను గుర్తించి.. దుశ్శాలువతో, మేమెంటో సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం పోలీస్ శ్రీనివాసులు, బలిజ సంఘం రెడ్డి ప్రసాద్, బహుజన సేన సభ్యులు, బీసీ యువ నాయకులు సంద్యాల హరికృష్ణ, భాను ప్రకాష్, మహమ్మద్ అలీ, ఎం వెంకటేష్, లక్ష్మీనారాయణ, హరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-బి కొత్తకోట: నగర పంచాయితీ లో నీ, భారత్ హై స్కూల్ నందు నందు సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలుశుక్రవారం మండల విద్యాధికారి రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రెండు వందల ఏండ్ల క్రితం విద్యావిప్లవ క్రాంతి "సావిత్రిబాయి పూలే" వేసిన విద్య పునాదులే నేటి స్త్రీ స్వేచ్ఛకి ప్రధాన కారణమన్నారు మహిళల సాధికారతకు నిలువెత్తు రూపం భారతదేశంలో మహిళా విద్యకు పెద్దపీట వేస్తూ అట్టడుగు వర్గాలకు చెందిన స్త్రీలు చదువుకునేందుకు ఆమె పాఠశాలలు ప్రారంభించి తన భర్తతో కలిసి సత్యశోధక సమాజాన్ని స్థాపించి బాల్య వివాహాలు మూఢనమ్మకాలను నిర్మూలన రూపుమాపటం, వితంతు పునర్వివాహం కోసం శ్రమించారు సావిత్రి బాయి పూలే వారి జయంతి సందర్భంగా ఆ మహనీయురాలను స్మరించుకుంటూ మండల విద్యాధికారి రెడ్డిశేఖర్, మహిళా ఉపాధ్యాయులు నివాళులు అర్పించారు. . ఈ కార్యక్రమంలో భారత్ హై స్కూల్ మహిళా ఉపాధ్యాయులు బాస్ నాయకులు సింగన్న, సచిన్, నక్కా మహేష్ ,%వీ=జ% సిబ్బంది ఉబెదుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు మండలం కాకులారం పల్లి గ్రామం, ఇందిరమ్మ కాలనీ కోదండ రామస్వామి రాములవారి గుడి దగ్గర తిరుపతికి చెందిన శ్రీ రమాదేవి సూపర్ స్పెషాలిటీ మల్టీ హాస్పిటల్ సిబ్బంది, వారిచే ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ పీలేరు పట్టణ అధ్యక్షులు దళవాయి సురేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు వారు తెలిపారు.జనవరి 4న శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం రెండు వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.సంబంధిత రోగులకు అన్ని రకాలుగా వైద్యం అందించినట్లు తెలిపారు. అనంతరం ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా అర్హులైన వారికి ఉచిత వైద్య సేవలు మరియు ఉచిత ఆపరేషన్లు చేయనున్నట్లు శ్రీ రమాదేవి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వర్గాలు తెలిపారు.

పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కమీషనర్

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా శుక్రవారం నాడు స్థానిక జమ్మలమడుగు రోడ్డులోని ప్రధాన కాలువల నుండి మదూరు ఛానల్ వరకు కాలు వల యందు పేరుకుపోయిన సిల్ట్‌ను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు. అలాగే కేసన్న సత్రం వీధి మరియు శాస్త్రీ నగర్ మరియు వైఎస్ నగర్ తదితర ప్రాంతాలలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెటినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు కాలువల్లో పేరకుపోయిన చెత్తను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నూర్ బాషా, మలేరియా మేస్త్రి ఐజయ్య తదితరులు పాల్గొన్నారు.

7న జిల్లా స్థాయి మహిళలకు కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: భారత ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ కేంద్రం కడప శాఖ మరియు వికసిత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రొద్దుటూరు పట్టణంలో 7వ తేదిన జిల్లా స్థాయిలో మహిళలకు కబడ్డీ పోటీలు పట్టణంలోని ఎద్దుల సుబ్బమ్మ గర్ల్స్ హైస్కూల్ మరియు అనిబిసెంట్ మున్సిపల్ గ్రౌండ్ నందు నిర్వహిస్తున్నట్లు వికసిత ఫౌండేషన్ కార్యదర్శి శూలం శివప్రసాద్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కబడ్డీ పోటీల నందు 15నుండి 29సంవత్సరాలలోపు మహిళలు అర్హులని, ఈ పోటీల్లో గెలుపొందిన వారికి ట్రోఫితో పాటు క్యాష్ ప్రైజ్ మొదటి బహుమతి రూ. 10వేలు, రెండవ బహుమతి రూ. 7వేలు, మూడవ బహుమతి రూ. 5వేలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే పోటీల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికి భారత ప్రభుత్వం వారి సర్టిఫికెట్ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన వారు 91541 95061, 96424 71500అనే నంబర్లకు ఫోన్ చేసి వారి టీం పేరును నమోదు చేసుకోవాలని కోరారు.

మహిళా లోకానికి ఆదర్శనీయం సావిత్రిబాయి పూలే - టిడిపి నాయకులు నాగూర్ వలి కితాబు

విశాలాంధ్ర-మదనపల్లె : నేటితరం మహిళా లోకానికి సావిత్రిబాయి పూలే ఆదర్శనీయమని టిడిపి నాయకులు నాగూర్ వలి (షో ఆఫ్ శీన) పేర్కొన్నారు.శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని స్థానిక బెంగళూరు బస్టాండ్ టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఆదేశాల మేరకు నాయకులు గిరీష్, ప్రభాకర్,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి,జెసిబి మధుసూదన్ రెడ్డి,తమ్మిశెట్టి రామకృష్ణ,బావాజాన్,వెంకటేష్,పూజారి అంజి,టెంపర్ రాజేష్,వేల్పుల వెంకటేష్,కుమార్, అదెప్ప, రామసుబ్బయ్య తదితరులతో కలిసి ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాగూర్ వలి మాట్లాడుతూ అగ్రవర్ణాలు ఆధిపత్యం చలాయిస్తున్న రోజుల్లో అనగారిన వర్గాల మహిళ అభ్యున్నతి,వారిలో విద్యా చైతన్యం కొరకు విశేష సేవలు అందించారని కొనియాడారు. చిన్నవయసులోనే వివాహం చేసుకున్నప్పటికీ చదువుపై ఉన్న మక్కువతో తన భర్త జ్యోతిరావు పూలే వద్ద విద్యాబుద్ధులు నేర్చుకుని ఎంతోమంది మహిళలకు పంతులమ్మ అయారన్నారు. తద్వారా భారతదేశంలో మహిళ విద్య చైతన్యానికి శ్రీకారం చుట్టార న్నారు.సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని మహిళలు అన్ని రంగాల్లో రాణించి రాష్ట్ర,దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: పట్టణ పరిధిలోని ఆటోనగర్‌లో ఓ రూములో అక్రమంగా నిల్వ ఉంచిన 184బస్తాల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు శుక్రవారం నాడు సీజ్ చేశారు. రూరల్ పోలీసులు అందించిన సమాచారం మేరకు రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగి రూంలో ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. తహసీల్దార్ గంగయ్య, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున మరియు అధికారుల సమక్షంలో పంచనామా చేసి అక్రమ బియ్యాన్ని సీజ్ చేశారు. అయితే ఇది ఎవరికి సంబంధించిన బియ్యం అనేది తేలాల్సి ఉంది. బియ్యం శాంపిల్స్ ల్యాబ్‌కు పంపుతున్నట్లు తహసీల్దార్ గంగయ్య తెలిపారు. ల్యాబ్ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే ఈ బియ్యం ఎవరు నిల్వ ఉంచిన అక్రమారులు విశయం తెలుసుకొని పరారీలో ఉన్నట్లు సమాచారం. ఈ బియ్యం అక్రమ రవాణా వెనుక వ్యక్తులపై పోలీసులు విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.

మంత్రి లోకేష్ దృష్టికి భావన టౌన్షిప్ అక్రమాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : భావన టౌన్షిప్ అక్రమాలపై టిడిపి ప్రతిపక్షంలో ఇచ్చిన మాటను నెరవేర్చాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి కోరారు.శుక్రవారం మంగళగిరి లోని తన నివాసమందు ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి భావన టౌన్షిప్ అక్రమాలపై వినతి పత్రంతోపాటు 400 పేజీల పుస్తకాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2023లో యువగళం పేరుతో నిర్వహించిన పాదయాత్రలో కడపలో పర్యటించిన సందర్భంగా, చింతకొమ్మ దిన్నె మండలం మూలవంక లోని భావన టౌన్షిప్ అక్రమాలపై అనాడే పూర్తి వివరాలు ఆధారాలతో కూడిన సమాచారాన్ని తమరి దృష్టికి తీసుకొచ్చామని, ఆనాడే టిడిపి అధికారంలోకి వస్తే దీనిపైన కమిటీని వేయించి పూర్వ ఫలాలు పరిశీలిస్తామని అందులో అక్రమాలను గుర్తించి వాటిని ప్రభుత్వ సముదాయాలకు వాడుకుంటామని ఆనాడు బహిరంగ సభలో చెప్పిన మాటను అమలు చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సిద్దరామయ్య, మక్బుల్ భాష, మదగలం ప్రసాద్, తస్లీమ్, లక్ష్మీదేవి, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిరుతా..? హైనానా... ?

విశాలాంధ్ర-రామసముద్రం: రామసముద్రం మండలంలోని మూగవాడి పంచాయతీ గుండ్లపల్లె గ్రామ పొలాలలో శుక్రవారం పశువుల కాపరులకు చిరుత పులి కనపడిందని ఆందోళనకు గురయ్యారు. తాము చూసింది చిరుతపులేనని చెబుతున్నారు. వరి మళ్లలో అడుగులు స్పష్టంగా కనబడుతు న్నాయి.అయితే ఫారెస్ట్ అధికారి చిట్టిబాబు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి అడుగులు చిరుత పులివి కాదని హైనవని చెప్పారు. చిరుత పులి వచ్చిందని స్థానికులు చెప్పుకోవడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

మిట్స్‌లో జాతీయ స్థాయి
టెక్నోకల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ వెబ్ సైట్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్, మదనపల్లె నందు అశ్వ 2025 - జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ ఫెస్ట్ వెబ్ సైట్ ను మరియు ప్రమోషనల్ పోస్టర్ ను కళాశాల నందు ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ ఆవిష్కరించారు. ప్రతి ఏటా కళాశాలలో నిర్వహించే ఈ ఫెస్ట్ లో విద్యార్థులకు వివిధ పోటీలను టెక్నికల్, కల్చరల్ మరియు స్పోర్ట్స్ విభాగాలలో నిర్వహిస్తామని, 2025 సంవత్సరము ఫిబ్రవరి 21 మరియు 22 వ తేదీలలో రెండు రోజుల పాటు ఈ పోటీలను నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఇందులో జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్, డిగ్రీ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని, వివరాలు కళాశాల అశ్వ వెబ్ సైట్ www.ashv2k.in లేదా www.mits.ac.in లో పొందుపరిచామని ఆయన అన్నారు. ఈ వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ వివరాలు మరియు పోటీలకు సంబంధించిన వివరాలు ఉన్నాయని, ఈ కార్యక్రమంలో ప్రతి ఏటా సినీ ప్రముఖులు పాల్గొని విద్యార్థులను అలరిస్తారని, ఈ సారి కూడా సినీ నేపథ్య గాయకులు మరియు తారలు పాల్గొంటారు అని ఆయన అన్నారు. ఆవిష్కరణ కార్యక్రమం లో కళాశాల అశ్వ - 2025 కన్వీనర్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కమాల్ బాషా, కో - కన్వీనర్ ప్రదీప్ కుమార్ స్టూడెంట్ కో ఆర్డినేటర్స్ జగన్ మోహన్ రెడ్డి, సుశాంత్, పవన్, వంశీధర్ రెడ్డి, హారిక మరియు హర్షిత లు పాల్గొన్నారు.

కోడూరులో మురుగుకాలువల పనులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామంలో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.9.59 లక్షల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ, మురుగుకాలువల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అసౌకర్యాన్ని తొలగించనున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షులు మల్లు వెంకటమోహన్‌రెడ్డి తెలిపారు. డ్రైనేజీ నిర్మాణం పనులు పూర్తి కావడం ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు ఓ మేరకు సౌకర్యం కలుగనుంది.

స్మశానానికి దారి చూపండి

అధికారులకు కోడూరు వాసుల వినతి

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రభుత్వం దృష్టికి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధిలోని వైకోడూరు గ్రామానికి సంబంధించి సమీపంలోని పాగేరు వంక గట్టుపై స్మశాన వాటిక ఉంది. అంత్యక్రియ నిమిత్తం అక్కడికి వెళ్లేందుకు వీలుగా సరైన దారి లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా ఉన్న రస్తా నీటి మడుగుతో నిండిఉన్న కారణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా మృతదేహాలను స్మశాన వాటికకు తీసుకెళ్లాల్సి వస్తోందని వారు గుర్తుచేశారు. ఇక్కడ ప్రత్యామ్నాయ మార్గాన్ని తరచూ అన్వేషించుకోవాల్సివస్తోందని వారు అంటున్నారు. స్మశాన వాటికతో పాటు గుట్ట ప్రాంత పొలాలకు వెళ్లేందుకు దశాబ్దాలుగా ఉన్న దారి వంక నీటితో మడుగుగా మారి రాకపోకలకు అసౌకర్యంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ సిమెంటు పైపులను అమర్చి సిమెంటు కాంక్రీటుతో రోడ్డు నిర్మించడం ద్వారా అసౌకర్యాన్ని తొలగించాలని మనవి చేస్తున్నారు. ఈ పనులు చేపడితే వ్యవసాయ పనులపై పొలాలకు వెళ్లేందుకు, పశువుల కాపరులకు కూడా సౌకర్యవంతంగా ఉంటుందని స్మశానవాటికకు కూడా దారి సౌకర్యం కలుగుతుందని స్థానికులు అధికారులకు గుర్తుచేస్తున్నారు. ఆ దిశగా సంబంధిత అధికారులు పనులు చేపట్టి స్మశానవాటికతో పాటు గుట్ట ప్రాంత పొలాలకు వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రేషన్ షాపులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-వేముల : మండలంలోని 13 రేషన్ షాపులకు శాశ్వత ప్రాతిపదికన దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు మండల తాహాసిల్దార్ ఇందిరా రాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 13 రేషన్ షాపులకు రిజర్వేషన్ ప్రకారం అప్లై చేసుకోవాలని పెద్దజుటూరు -1 ఓపెన్ కంపిటేషన్ (మహిళ), పెద్దజుటూరు-2 (వినికిడి లోపం), ఎద్దులయేని -ఈడబ్ల్యూఎస్, సిద్దంరెడ్డి పల్లె -షెడ్యూలు తెగలు, గొల్లల గూడూరు-1 ఓపెన్ కంపిటేషన్, గొల్లలగూడూరు-2 ఓపెన్ కంపిటేషన్, నల్లచెరువు పల్లి -ఓపెన్ కంపిటేషన్, పెండ్లూరు - ఈడబ్ల్యూఎస్, నారేపల్లి- షెడ్యూల్ తెగలు, చాగలేరు బ్యాక్ వర్డ్ క్లాస్ (గ్రూప్ -డి), వేల్పుల- షెడ్యూల్ కులాలు, మబ్బు చింతలపల్లి - ఓపెన్ కంపిటేషన్ లుగా రిజర్వేషన్ నిర్ణయించినట్లు కావున దరఖాస్తుదారులు నేటి నుంచి ఈనెల తొమ్మిదవ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడునని తెలిపారు. దరఖాస్తుదారులకు ఈనెల 17వ తేదీన వ్రాతపరీక్ష జరుపబడునని కావున నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రకటనలో తెలిపారు.

సావిత్రి భాయ్ పూలే జయంతి

విశాలాంధ్ర-కడప రూరల్ : అఖిల భారత విద్యార్థి సమాఖ్య నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రి భాయ్ పూలే చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.శివ శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. ఆమె నిమ్న వర్గాల అభ్యు న్నతికి కృషి చేసిన జ్యోతీరావ్ పూలే భార్య. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలిసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది.కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. నూతన వ్యవస్థ కోసం, ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. సమాజంలోని కులతత్వం, పురుషాధిక్య ధోరణులు కలిగిన చాలామంది పండిత మేధావులందరికీ కూడా ఆమె కేవలం జ్యోతిరావు పూలే భార్యగా మాత్రమే తెలుసు. కానీ ఆమె ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు.పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్ష కార్యదర్శులు అఖిరానందన్,తేజ నగర సహాయ కార్యదర్శులు చంద్ర, అరుణ్ నగర ఉపాధ్యక్షులు అశోక్, మస్తాన్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మనుస్మృతి చట్టాలను మంటల్లో కాల్చిన
క్రాంతి జ్యోతి మాత సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర- పీలేరు : మాత సావిత్రిబాయి పూలే 194వ జయంతిని పురస్కరించుకొని నేడు పీలేరు మండలం, ముడుపులవేముల విద్యానగర్ నందు భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కార్యవర్గ సభ్యులు ముల్లంగి కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఆమె చిత్రపటానికి మహిళలతో కలిసి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణి కుమార్ లు మాట్లాడుతూ మనుస్మృతి అమలు చేసిన దుర్మార్గమైన చట్టాలను మంటలకు ఆహుతి చేసిన క్రాంతి జ్యోతి ఆధునిక భారత మహిళ తొలి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే భారతదేశ చరిత్ర పుటల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని వీరు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన నాయకులు ముల్లంగి కృష్ణయ్య, పల్లిపోగు హరినాథ, నాగేశ్వరరావు, ముల్లంగి గురవయ్య,రామకృష్ణ, గురునాథ రమణ మాల మహానాడు నాయకులు కే.గట్టప్ప జెట్టి మల్లికార్జున, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్

విశాలాంధ్ర- మదనపల్లె : హామీలు అమలు పరచడంలో కూటమి ప్రభుత్వం తీవ్రంగా విఫలమైందని,తల్లికి వందనం పథకానికి కూటమి సర్కార్ ఈ విద్యా సంవత్సరానికి మంగళం పాడేసిందని మదనపల్లె నియోజకవర్గం వైఎస్సార్ పార్టీ సమన్వయ కర్త నిసార్ అహ్మద్ విమర్శలు గుప్పించారు. శుక్రవారం స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్స రంలో సిఎం చంద్రబాబునాయుడు కేబినెట్ 80 లక్షల మంది విద్యార్థుల తల్లులకు షాక్ ఇస్తూ వచ్చే ఏడాది ఆలోచిద్దామంటూ కేబినెట్ చేతులు దులుపుకోవడం బాధాకరమైన విషయమన్నారు. ఈ ఏడాది తల్లికి వందనం లేనట్టేనని తేలిపోయిందని, అధికారంలోకి రాగానే పిల్లలందరికీ తల్లికి వందనం ఇస్తామని ఎన్నికల్లో చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందేనన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న ఐదేళ్లు ప్రతి నెలా సంక్షేమ క్యాలెండర్ అందించిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. ఇప్పటికైన డిఎస్సీ ప్రకటించి టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మదనపల్లె పట్టణంలో రద్దీగా ఉండే సబ్ రిజిస్టర్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం వద్ద మరుగుదొడ్లు నిర్మించేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే జయంతిని పులే జయంతిని పురస్కరించుకొని టీడీపీ బీసీ నాయకులు మరియు ప్రొద్దుటూరు కృష్ణాలయ కమిటీ చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో మహిళా విద్యా ఉద్యమ సిద్ధాంత కర్త, భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రి బాయి పూలే 1831వ సంవత్సరం జనవరి 3వ తేదిన జన్మించారని, మహారాష్ట్ర రాష్ట్రం సతెర జిల్లా, నయగవ్ గ్రామంలో పుట్టారని అన్నారు. 185వ జన్మదినాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యాబుద్ధులు చెప్పడానికి మే 12న 1848న దేశంలో బహుజనులను మొట్టమొదటి పాఠశాల ప్రారంభించారని, సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా కానీ మడమ తిప్పకుండా కేవలం 4సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారని అన్నారు. ఇలా 1848లోనే విద్యా ఉద్యమం ప్రారంభించిన దేశంలో మొదటి మహిళ ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు అని ఆయన కొనిఆడారు.

ఎస్సీ వర్గీకరణ వద్దు

ఏకసభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ మిశ్రాకు వినతి పత్రం అందజేసిన జై భీమ్ మాల మహాసేన

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ :షెడ్యూలు కులాల వర్గీకరణపై చైర్మన్ రాజీవ్ మిశ్రా అభిప్రాయ సేకరణ కోసం.. శుక్రవారం వైఎస్సార్ జిల్లాకు విచ్చేసిన ఏకసభ్య కమీషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా గారికి యస్సిల ను ఏ బి సి డి లు గా వర్గీకరణ చేయవద్దు అని దీని ద్వారా మాల లు అధికంగా నష్ట పోతారని చదువు కొని నిరుద్యోగులు గా అనేకమంది మాల లు వున్నారని కుల వృత్తి లేక కేవలం చదువే నమ్ముకుని వున్న మాలలకు వర్గీకరణ వల్ల నష్టం వాటిల్లుతుందని ఎట్టి పరిస్థితి లో వర్గీకరణ చేయరాదని వర్గీకరణ వల్ల కలిగే నష్టాలను పొందుపరచి ఇరవై మూడు పేజీల వినతి పత్రం జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో అందజేసిన అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ ప్రధాన కార్యదర్శి చైతల్య మరియు దళిత నేతలు రాజమణి, సి హెచ్ వినోద్ కుమార్, పల్లె శివ, అరుణ కుమారి, వసంత్, దివాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు విద్య అవసరమని గుర్తించిన సావిత్రీబాయి పూలే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా బి.సి. సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో కడప నగరంలోని రాజు విద్యాసంస్థల్లో సావిత్రి బాయి పూలే గారి చిత్ర పటానికి పూలమావేసి వారు దేశంలో విద్యా వ్యాప్తికి కృషి చేసిన విషయంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో గెలిచిన వారికి స్లిక్ పెన్నులు, ఎగ్జామ్ ప్యాదులు, పెన్నులు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మాసా కోదండ రామ్, పాఠశాల కరెస్పాండెంట్ పార్వతి, లు బిసి నాయకులు, ప్రధానోపాధ్యాయులు బొజ్జ ఓబయ్య మాట్లాడుతూ చదువుల తల్లి, క్రాంతి జ్యోతి సావిత్రి బాయి పూలే గారి 194వ జయంతి సందర్భంగా వారికి మనస్పూర్తిగానివాళులర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరసింహులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు రాంప్రసాద్, రామ్మోహన్, మహబూబ్ బాషా, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, శాంతి, మౌనిక, భారతి, సువర్ణ, శివ మనీషా తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో న్యాయ విజ్ఞానం పెరిగేలా ఐఏఎల్ కృషి చేయాలి

విశాలాంధ్ర- రాయచోటి రూరల్ : ప్రజలందరిలో న్యాయవ్యవస్థ పట్ల రాజ్యాంగం, చట్టాల పట్ల పరిజ్ఞానం పెరిగేటట్లుగా భారత న్యాయవాదుల సంఘం - (ఐఏఎల్) కృషి చేయాలని రాయచోటి ఐదవ అదనపు జిల్లా జడ్జి కృష్ణన్ కుట్టి అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం ఐఏఎల్ 2025 డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో న్యాయమూర్తి కృష్ణన్ కుట్టి పాల్గొన్నారు. ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశానుసారం న్యాయ విజ్ఞాన సదస్సులు దేశ వ్యాప్తంగా జరుగుతున్నాయని అయినప్పటికీ ప్రజల్లో చట్టాల పట్ల, రాజ్యాంగం ప్రజలకు కల్పించిన హక్కుల పట్ల మరింతగా విజ్ఞానం పెరగాల్సిన అవసరం ఉందని ఐఏఎల్ లాంటి సంస్థలు ముందుకు వచ్చి ప్రజల్లో న్యాయ పరిజ్ఞానాన్ని పెంచాలని ఆయన అన్నారు. అన్ని కుల మతాల పవిత్ర గ్రంథం అయిన భారత రాజ్యాంగం గురించి అదేవిధంగా చట్టాల గురించి ప్రజలందరికీ వివరించడానికి భారత న్యాయవాదుల సంఘం వచ్చే వారం నుండి చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నట్లు భారత న్యాయవాదుల సంఘం అన్నమయ్య కడప ఉమ్మడి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ టి ఈశ్వర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆనంద్ కుమార్ పి.రెడ్డయ్య అన్నారు. చైతన్య సదస్సులు నిర్వహించడానికి న్యాయవాదుల సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి రెడ్డయ్య డి నాగముని పిపి జగన్మోహన్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా హింస చెలరేగి పోతోంది

విశాలాంధ్ర-మదనపల్లె : ప్రపంచ వ్యాప్తంగా హింస చెలరేగి పోతోందని దక్షిణ భారత సమన్వయ కర్త డాక్టర్ అబ్రహం కరికం అన్నారు. శుక్రవారం యునైటెడ్ రిలీజియన్స్ ఇనిషియేటివ్స్ ఆంధ్రప్రదేశ్ చాప్టర్ క్లస్టర్ మీటింగ్ స్థానిక చైతన్య సర్వీస్ సొసైటీ నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హింస చెలరేగి పోతోందని, దేశాలమధ్య ప్రజల మధ్య వైషమ్యాలు నానాటికి పెరిగిపోతోందని, దీన్ని నివారించడానికి అహింస, శాంతి కాముకత మంచి మార్గాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ సమన్వయకర్త వి. యస్. రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ శాంతికొరకు పలు కార్యక్రమాలు చేపడుతున్నామని, బాల్యంనుండే శాంతి పట్ల అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నామని హింసా నివారణ అంశాన్ని పాఠ్య పుస్తకాలలో చేర్చాలని కోరుతున్నామన్నారు. చైతన్య సంస్థ అధ్యక్షులు యమ్. పి. ఆనంద్ మాట్లాడుతూ ఈ అద్భుత కార్యక్రమాన్ని తమ సంస్థ లో నిర్వహించడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమం లో వై. యస్. మునిరత్నం, వన్ బిలియన్ యూత్ ఫార్ పీస్ కో ఆర్డినేటర్ హనుమంతప్ప, బ్రెయిన్ యోగ శ్రీనివాస్, చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ కవితరాణి, అడ్మిన్ డైరెక్టర్ బాబు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ చరణ్, ట్రెజర్ గిరిజమ్మాల్,రుద్రశేఖర్ రెడ్డి, చిట్టిబాబు, ఫరీదా, మోహన్, శోభారాణి, ప్రసాద్, బి. సుభద్ర తదితరులతో పాటూ పలువురు స్వచ్ఛంద సంస్థల పతినిధులు పాల్గొన్నారు.

మహిళలకు విద్య లేకుండా దేశం ప్రగతి సాధించలేదు

డా. ఓబుల్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సావిత్రిబాయి పూలే జయంతి ని పురస్కరించుకుని కోటిరెడ్డి మహిళా కళాశాలలో జనవిజ్ఞాన వేదిక సమతా విభాగం సాయి తీసుకురవంతి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సంయుక్తంగా విద్యార్థులకు సావిత్రిబాయి జీవితం ఎంత స్పూర్తిదాయకమో తెలియజేస్తూ సభను నిర్వహించారు ఈ సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి సలీం భాష అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రతి ఒక్కరు చదువుకోవాలని ఆయన కోరారు. ఆధునిక మహిళలు చరిత్రను తిరగరాస్తారని గురజాడ చెప్పిన వాక్యం సత్యం అని చెప్పారు అయినప్పటికీ సమాజంలో ఇప్పటికీ నిరక్షరాస్యత కడప జిల్లాలోని 50శాతం ఉందని బాల్యవివాహాలు జరుగుతున్నాయని భ్రూణహత్యలు జరుగుతున్నాయని ఈ సమాజంలో మహిళల పట్ల వివక్షత పోకుండా మహిళలు ముందుకు రాలేరని దీనికి పురుషుల వైఖరి మారాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కడప సిటిజన్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ ఓబుల్ రెడ్డి,సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్ల కుమారస్వామి,జనవిజ్ఞాన వేదిక సమత విభాగం కన్వీనర్ సునీత,ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ దీప్తి,ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ నాగరత్న, ఈ సమావేశంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు పొందిన డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ శచీ దేవి ని సన్మానించారు. పార్లమెంటులో ప్రసంగించిన ఆ కళాశాల విద్యార్థి సానియాను, ఎన్ఎస్ఎస్ బెస్ట్ వాలంటీర్ బహుమతి పొంది వందన ను కూడా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన విధికి అధ్యక్షులు శివరాం బుద్ధిస్ట్ కల్పిత సొసైటీ నాయకులు మల్లెల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఇంటలిజెన్స్ అధికారి ఇంటికి మాజీ సీఎం

విశాలాంధ్ర- మదనపల్లె : ఇంటలిజెన్స్ విభాగంలో పనిచేసిన మాజీ ఇంటిలిజెన్స్ అధికారి ఇంటికి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి శుక్రవారం వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మదనపల్లె పట్టణం నీరుగట్టువారి పల్లెకు చెందిన స్వర్గీయ రామచంద్రయ్య నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో ఇంటలిజెన్స్ అధికారిగా పని చేశారు. శుక్రవారం మదనపల్లెకు వచ్చిన మాజీ సీఎం వారి ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యుల యోగక్షేమాలు విచారించారు. ఆ కుటుంబానికి అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. మాజీ సీఎం వెంట జిల్లా యుటీఎఫ్ కార్యదర్శి పురం వెంకటరమణ, మండల విద్యాశాఖ అధికారి రాజగోపాల్, ఉపాధ్యాయ నాయకులు మునిరాజా, భానుమూర్తి, పెద్ద ఎత్తున స్థానిక నాయకులు ఉన్నారు.

కప్పేసిన పొగ మంచు

ఉదయం 10 గంటల వరకు వీడని వైనం

వాహనదారులు, ప్రజలకు ఇబ్బందులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : తెల్లవారుజాము నుండి ఉదయం 10 గంటల వరకు పొగ మంచు పూర్తిగా కప్పేయడంతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో ప్రయాణానికి ఇబ్బందులు తప్పలేదు. మూడు రోజులుగా చలి తీవ్రత అధికంగా ఉండడంతో పాటు శుక్రవారం పూర్తిస్థాయిలో పొగ మంచు కప్పేయడంతో చలి తీవ్రత మరింత పెరిగిపోయినట్లు అయింది. ఈ పొగ మంచు అటు రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించక తప్పడం లేదని పలువురు వాపోతున్నారు. పొగ మంచుతో పూత దశలో ఉన్న కంది, అలసంద, పెసర, మామిడి వంటి పంటలకు పొగ మంచు రోగాలను తెచ్చిపెట్టే పరిస్థితి నెలకొన్నదని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పొగ మంచు పూతను పూర్తిగా దెబ్బతీస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబును కలసిన రవికుమార్‌నాయుడు



విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా సచివాలయం లోని ఆయన ఛాంబర్లో కలిసిన బద్వేలు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు చెరుకూరి రవికుమార్ నాయుడు. బద్వేల్ నియోజకవర్గ ప్రజల తరఫున సీఎం నారా చంద్రబాబు నాయుడుకు నూతన సంవత్సరపు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాయలసీమలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గం బద్వేల్ అని, బద్వేల్ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాలని ముఖ్యమంత్రిని కోరారు. బద్వేలు నియోజకవర్గ ప్రజల సమస్యల గురించి చంద్రబాబు నాయుడుకు వినతి పత్రం సమర్పించినట్లు తెలియచేసారు. ముఖ్యమంత్రి కూడా శ్రద్ధగా విని, అన్ని వివరాలు అడిగి తెలుసుకుని , పూర్తిస్థాయిలో బద్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పడం జరిగింది అని రవి కుమార్ తెలియజేశారు.

ఘనంగా రితీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : బద్వేల్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు,ఇంచార్జ్ రితీష్ రెడ్డి జన్మదిన సందర్భంగా స్థానిక పోరుమామిళ్లలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు రంగసముద్రం ఎంపీటీసీ కల్వకూరి రమణ ఆధ్వర్యంలోకేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చిన్న రాయుడు,మాజీ ఎంపీటీసీ నడిపి వెంకటసుబ్బయ్య, కల్వకురి చిన్న వెంకటసుబ్బయ్య , హిమాం హుస్సేన్, తిరుమల శెట్టి సుబ్బారావు, పాపయ్య, కరిముల్లా, కేశవ, శ్రీకాంత్, నాయబ్, శివకుమార్, నాగేంద్ర ,కిషోర్ ,భాష రాజేష్, నాగరాజు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని కార్యక్రమంలో విజయవంతం చేయడం జరిగినది.

అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు : జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా, రెవెన్యూ సదస్సులలో ప్రజల నుండి వచ్చే అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హెచ్చరించారు. శుక్రవారం శెట్టిగుంట గ్రామ సచివాలయం వద్ద శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తుందన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారులు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. 6 డిసెంబర్ 2024 నుండి ప్రారంభమైన నాటి నుండి వచ్చిన మొత్తం ఆర్జీలను పరిష్కరించాలన్నారు. రెవిన్యూ సదస్సులకు సంబంధించిన ఆర్జీలు,ఎన్ని పరిష్కరించారు,ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి అనే పూర్తి సమాచారం జిల్లా కేంద్రానికి తెలపాలన్నారు. జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. రెవిన్యూ సదస్సులో తహశీల్దార్ ఎస్ మహబూబ్ చాంద్, సూపరింటెండెంట్ ఎం శివకుమార్, ఆర్ఐ లక్ష్మిదేవి, సీనియర్ అసిస్టెంట్

మల్లిఖార్జున రెడ్డి,విఆర్ఓ లు యోహాను, లక్ష్మినారాయణ, విఆర్ఎలు కె వెంకటమ్మ, వెంకటయ్య, గ్రామసచివాలయ సిబ్బంది,శెట్టిగుంట పంచాయితీ పరిధిలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుప్పట్లు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ 4,7 ఆధ్వర్యంలో కడప నగరంలోని సాయిబా అనాథ శరణాలయం పిల్లలకు, దుప్పట్లు, రైటింగ్ ప్యాన్‌లు, నోట్ పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. శుక్రవారం సాయంత్రం సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా వీటిని విశ్వవిద్యాలయ కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త డాక్టర్ వెంకట్రామిరెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ కె. లలిత, డా.ఎస్.సునీత చేతుల మీదుగా వీటిని అందజేశారు. సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించమన్నారు. క్రమశిక్షణతో చక్కగా చదువుకొని ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైవీయూ అధ్యాపకులు అశ్వత్ రెడ్డి, అనాథ శరణాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయురాలు.సావిత్రి భాయ్ పూలే

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సామాజిక విప్లవ వనిత... చదువుల తల్లి.. ఆదర్శ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయ్ పూలే అని జిల్లా ఉప విద్యాధికారి జి.రాజగోపాల్ రెడ్డి కొనియాడారు,రాష్ట్రోపాధ్యాయ సంఘం ,ఆంధ్రప్రదేశ్, ఎస్టియూ ,కడప జిల్లా శాఖ అధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ ఉర్దూ బాలుర ఉన్నత పాఠశాల,కడప నందు ఏర్పాటు చేసిన మన దేశం లోని మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రి భాయి పూలే జయంతి" "జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ" వేడుకల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీ.విజయలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు, సభకు ముఖ్య అతిధిగా పాల్గొన్న కడప జిల్లా ఉప విద్యాధికారి జి. రాజగోపాల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి మాట్లాడుతూ "భారతదేశ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా జరుపుకుంటున్నామంటే సావిత్రి భాయ్ పూలే గారి గొప్పతనమే అని కుల వ్యవస్థకు వ్యతిరేకంగా,పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాడిన సామాజిక విప్లవ వనిత అని పేర్కొన్నారు. కడప జిల్లా ఎస్టియూ ఆద్వర్యంలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా..అనంతరం ప్రధానోపాధ్యాయులు సీ.విజయలక్ష్మి గారికి, ఉపాధ్యాయులు మరియా రాణి, జాకీరా ఖానం రకీబున్నిసా, సయ్యద్ ఖుష్నోర్,ఫాహ్మిద పర్వీన్ తాహెరా, మహిళా ఉపాధ్యాయులు జిల్లా ఉప విద్యాధికారి, ఎస్టియూ జిల్లా అధ్యక్షులు యస్.యం.డి.ఇలియాస్ బాషా, విద్యా కమిటీ మెంబర్ మహబూబ్ సాహెబ్, ఎస్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మహబూబ్ బాషా, రీజినల్ కన్వీనర్ అబ్దుల్ వాజిద్, పిడి షేక్ సాజిద్,పాఠశాల ఉపాధ్యాయులు ఫాహ్మిద పర్వీన్ సన్మానిస్తున్న ఉప విద్యాధికారి జి.రాజుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఉపాధ్యాయులకు ఇచ్చిన మాట నిలుపుకోవాలి - ఎస్‌టియు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉపాధ్యాయులకు ఇచ్చిన మాట నిలుపుకోవాలి లేని యెడల ఎస్టియు అద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడతామని ఎస్టియు రాష్ట్ర నాయకులు జి ఆదినారాయణరెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శుక్రవారం ఎన్జీఓ హోంలో ఎస్టియు రీజినల్ కన్వీనర్ కె వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 వ పీఆర్సీ కమీషన్ నియమించి నేడు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా 30 శాతం మధ్యంతర భృతిని తక్షణం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టియు జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పోకూరు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ జడ్పి ఉద్యోగుల పిఎఫ్,ఎపిజిఎల్ఐ, సరండర్ లీవ్ మొదలగు బకాయిలను ఉపాధ్యాయులకు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలు అనేక మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. కన్వనర్ గురుప్రసాద్ మాట్లాడుతూ 2023 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులపై యాప్ ల భారాన్ని తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎస్టియు మైనార్టీ కన్వీనర్ షేక్ మస్తాన్ భాష, కుమార్,హరినాథ్,మండల అధ్యక్షులు ఎం నరసింహులు, కార్యదర్శి బాలగంగాధర్, ఓబులవారిపల్లి, చిట్వేల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం చేసుకోవాలి

విశాలాంధ్ర - వల్లూరు : విద్యార్థులు నాణ్యమైన భోజనం తీసుకున్నప్పుడే సరైన ఎదుగుదల ఉంటుందని ది ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ సంస్థ డాక్టర్ లక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గంగాయపల్లి పీఎం శ్రీ మాడల్ స్కూల్ విద్యార్థులకు అయోడిన్ మీద ఆగ్రహ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వయోజన బాలలకు అయోడిన్ యొక్క ఉపయోగాలు వాటి వల్ల కలిగే రుగ్మతలు అయోడిన యొక్క ఉపయోగాల గురించి తెలియజేశారు. డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ సమాజంలో అయోడిన్ లోపం వల్ల ముఖ్యంగా థైరాయిడ్ మానసిక వైకల్యము ఏకాగ్రత లోపించడము అంగవైకల్యము మానసిక అభివృద్ధి లోపించడం వంటి సమస్యలను వయోజన మహిళలు వయోజన బాలల పాలిచ్చే తల్లులు గర్భిణీ స్త్రీలు ఎక్కువగా గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సురేష్ బాబు, సమస్త సిబ్బంది నరసింహులు , సరస్వతి, మంజువాణి, ఈశ్వరయ్య, ప్రేమ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

రేపు పులివెందులలో హాకీ క్రీడాకారుల ఎంపిక

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమి నందు ఆదివారం హాకీ జూనియర్, సబ్‌జూనియర్ పోటీల క్రీడాకారుల ఎంపిక చేయనున్నట్లు హాకీ కడప జిల్లా సెక్రటరీ శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులలోని వైఎస్ఆర్ ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ అకాడమీ నందు ఉదయం 9 గంటల నుండి జరుగుతున్నట్లు తెలిపారు. ఎంపికైన సబ్ జూనియర్ బాలుర జట్టు ఈ నెల జనవరి 17 వ తేది నుండి 19 వ తేది వరకు హాకీ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యములో మదనపల్లిలో జరగే 14వ రాష్ట్ర స్థాయి బాలుర సబ్ జూనియర్ చాంపియన్‌షిప్ నందు పాల్గొంటారన్నారు. ఈ ఎంపిక హాజరు అయ్యే క్రీడాకారులు కచ్చితంగా 01-01-2009 వ తేదీ తరువాత జన్మించినవారై ఉండాలన్నారు. జూనియర్ విభాగములో ఎంపికైన బాలుర జట్టు ఈ నెల 2వ వారములో కాకినాడలో జరగే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర చాంపియ న్షిప్ నందు పాల్గొంటారని ఇందులో పాల్గొనే క్రీడాకారులు కచింతగా 01-01-2006 వ తేది తరువాత జన్మించిన వారై ఉండవలెనన్నారు. ఈ ఎంపికలో పాల్గొనే జూనియర్ మరియు సబ్ జూనియర్ క్రీడాకారులు తమ వెంట ఆధార్, బర్త్ సర్టిఫికేట్‌లను తీసుకొని ఈ నెల 5 వ తేది ఉదయం 9:00 కి పులివెందుల పట్టణంలోని స్పోర్ట్స్ అకాడమీ నందు పులివెందుల హాకీ కోచ్ రవికి రిపోర్ట్ చేయాలనీ తెలిపారు.

రిజిస్ట్రార్‌ను సన్మానించిన డిహెచ్‌పీఎస్ నాయకులు

విశాలాంధ్ర-కడప రూరల్: నేడు కడప నగరంలోని జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో డిస్టిక్ రిజిస్ట్రార్ పియాన్ బాబుని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకత్వం డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ఆయనకు పూలమాల వేసి శాలవాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కానగలమునెయ్య జిల్లా ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు గోవిందు. హేమంత్ కుమార్. నాగార్జున తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కష్టపడి చదివి వెనకబడిన వర్గాల నుండి ఉన్నత స్థాయికి చేరి పేద వర్గాలకు సేవా అందం చడంలో డిస్టిక్ రిజిస్టర్ బాబు గారు ముందు వరసలో ఉంటారన్నారు.. ఆయనకు దేవుడు ఆయురారోగ్యాలు ప్రసాదించి, ఆయన ఉన్నత స్థానాలకు చేరాలని వారు కోరారు. ఈ సందర్భంగా డిస్టిక్ రిజిస్టర్ పీ ఎన్ బాబు గారు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు మరియు మీ డి హెచ్ పి ఎస్ తరపున దళిత వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యల పైన బాగా కష్టపడి పని చేయాలని వారు కోరారు. సమాజంలో యువత నైతిక విలువలతో సామాజిక బాధ్యతతో చెడు అలవాట్లకు దూరం గా ఉండి జీవించాలని వారు కోరారు డిహెచ్పిఎస్ నాయకులను వారు అభినందించారు.

చేనేత కార్మికులను ఆదుకోండి

- మంత్రి సవితమ్మకు వినతి పత్రం

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్రంలోని చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకోవాలని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్. సావితమ్మను మర్యాద పూర్వకంగా ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత రాష్ట్ర అధ్యక్షుడు ఓర్సు వీరభాస్కర్ విజయవాడలో మంత్రి చాంబర్లో కలిసి వినతి పత్రం అందజేశారు. మదనపల్లె, ధర్మవరం, కడప, మంగళగిరి, చీరాల, వెంకటగిరి, హిందూపురం, బాగేపల్లి తదితర పట్టణాలలోని గుంత మగ్గాల నేతన్నలకు చేనేత ఇవ్వాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు. చేనేత కార్మికుల సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. చేనేతలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి చేనేత పరిశ్రమను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. చేనేత కార్మికుల కుటుంబాలకు ప్రత్యేక వైద్య సదుపాయాలు చదువుకునే పిల్లలకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.

జగన్ అనాలోచిత నిర్ణయాలతోనే రోడ్డు నిర్మాణాలకు గ్రహణం

త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషి: టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి స్పష్టీకరణ

విశాలాంధ్ర-వేంపల్లి: మాజీ సీఎం జగన్ అనాలోచిత నిర్ణయాలతోనే వేంపల్లెలో రోడ్డు నిర్మాణ పనులకు గ్రహణం పట్టిందని పులివెందుల అసెంబ్లీ టిడిపి ఇన్‌చార్జి బిటెక్ రవి స్పష్టంచేశారు అందుకే పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని వీటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. వేంపల్లిలో రోడ్డు పనులను అధికారులతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం జగన్ అనాలోచిన నిర్ణయాల వల్ల రోడ్డు పనులు అసంపూర్తిగా ఉండిపోయాయన్నారు. అధికారంలో తామే మూడు దశాబ్దాల కాలం పాటు పరిపాలిస్తామనే అహంభావతో జగన్ వ్యవహరించారన్నారు. అసంపూర్తి నిర్మాణాల వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని, నిత్యం దుమ్ము,ధూళితో తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారన్నారు. అర్థాంతరంగా నిలిచిపోయిన పనులన్నీ వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని పునరుద్ఘాటించారు. వేంపల్లె నిర్మాణదశలో ఉన్న బస్టాండును అతి త్వరలో ప్రారంభిస్తామన్నారు. అలిరెడ్డిపల్లి వంతెన కూడా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించి ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూస్తామన్నారు. ఈ నిర్మాణ పనులకు సంబంధిం చి నిధులు మంజూరు చేసేందుకు సీఎం చంద్ర బాబు సిద్ధంగా ఉన్నారని బిటెక్ రవి వెల్లడించారు. కార్యక్రమంలో తుంగభద్ర హైలెవల్ కెనాల్ చైర్మన్ జోగిరెడ్డి, మండల పరిశీలకులు రఘునాథరెడ్డి, కన్వీనరు రామమునిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి, ఫైనాన్స్ కార్పోరేషన్ మాజీ డైరెక్టరు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

నిజాలను నిర్భయంగా నిగ్గు తేల్చే దినపత్రిక విశాలాంధ్ర

మాజీ జెడ్పిటిసి యర్రపురెడ్డి జయమ్మ

విశాలాంధ్ర -సుండుపల్లె: నిజాలను నిర్భయంగా నిగ్గు తేల్చే విశాలాంధ్ర దినపత్రికని ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వందేళ్లు పూర్తి చేసుకున్న దినపత్రికని కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రానికి సమీపంలోని రెడ్డివారిపల్లెలో యర్రపురెడ్డి అజయ్ రెడ్డి స్వగృహంలో 2025 నూతన విశాలాంధ్ర క్యాలెండర్ మాజీ జెడ్పిటిసి సభ్యురాలు యర్రపురెడ్డి జయమ్మ చేతుల మీదుగా విశాలాంధ్ర ప్రతినిధి,ఏపీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి పల్లం చందు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే మండల ఉపాధ్యక్షుడు యూసుఫ్, నాయకులు వెంకటేష్, గోపాల్, రవీంద్రరాజు,రెడ్డయ్య రాజు,యమ్ కే ఆర్ జూనియర్ కాలేజ్ పీడీ నాగార్జున,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

భాగ్యలక్ష్మికి సావిత్రి బాయి పూలే స్మారక పురస్కారం

విశాలాంధ్ర-మదనపల్లె :- పట్టణం సమీపంలోని అమ్మచెరువు మిట్ట నందు గల వెలుగు సంస్థ కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి కి సావిత్రిబాయి పూలే స్మారక పురస్కారం దక్కింది. సావిత్రీబాయి పూలే జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం మదనపల్లి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో భారతీయ అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే స్మారక పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఇందులో ఎమ్మెల్యే షాజహాన్ బాషా చేతుల మీదుగా వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు, సావిత్రీ బాయి స్మారక అవార్డు ను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా లోకానికి విద్యా దారిని చూపిన సావిత్రిబాయి పూలే జయంతి రోజున స్మారక పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి తమ సత్తా చాటాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మికి పట్టణంలోని ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్. ఉప్పలపాడును ఆదర్శంగా తీర్చిదిద్దిన విజయానంద్

విశాలాంధ్ర -జమ్మలమడుగు : జమ్మలమడుగు మండల పరిధిలోని ఆదర్శ గ్రామ పంచాయతీ ఎస్.ఉప్పలపాడు గ్రామాన్ని రాష్ట్రంలోనే ఉత్తమ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ విజయానంద్ కె దక్కుతుందని మాజీ టి. బి. హెచ్.ఎల్.సి చైర్మన్ ఎం.బి. శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీగా కె.విజయానంద్ పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన తమ గ్రామానికి చేసిన అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలకు కృతజ్ఞతగా శుక్రవారం ఎస్. ఉప్పలపాడు గ్రామంలో విజయానంద్ పేరు పైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం, మారెమ్మ దేవాలయం, మరియు దస్తగిరి స్వామి దర్గా, చర్చి నందు వివిధ ప్రార్థన మందిరాల్లో ప్రత్యేక ప్రార్థనలు, పూజలు నిర్వహించినట్లు తెలి పారు. అలాగే ఆయన చిత్ర పటాన్ని గ్రామంలో డప్పువాయి ద్యాల తో ఊరేగింపు నిర్వ హించి విజయానంద్ చిత్రపటా నికి క్షీరాభిషేకం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అందరూ పాల్గొని విజయానంద్ చేసిన సేవలను కొనియాడారు. అనంతరం గ్రామంలోని సచివాలయం, ప్రభుత్వాసుపత్రి, తాసిల్దార్ కార్యాలయం వివిధ కార్యాలయావరణంలో మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

సుదర్శన్ రెడ్డిని అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప : అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం గాలివీడు మండలం మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి నివాసానికి వెళ్లి పరామర్శించిన మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎస్.బి.అంజాద్ బాషా మరియు కడప వైసిపి నాయకులు శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా రైతు విభాగం అధ్యక్షులు సంబటూరు ప్రసాద్ రెడ్డి,నాయకులు దాసరి శివ, ఏటూరు నరసింహారెడ్డి, రఘు నాథ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఉన్నారు.

రేషన్ బియ్యం అమ్మినట్లు రుజువైతే కార్డు రద్దు

విశాలాంధ్ర-రాయచోటి: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ద్వారా రేషన్ కార్డుదారులు బియ్యం తీసుకొని అమ్మినట్లు రుజువైతే వారికి వెంటనే రేషన్ కార్డు రద్దు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. చౌక దుకాణాల ద్వారా బియ్యం తీసుకుని వచ్చే వాహనదారుల వద్ద బియ్యం తీసుకునే వాళ్ళు రసీదు తీసుకోవాలి. ఈనెల నుంచి రసీదు ఉంటేనే వారికి క్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. రేషన్ కార్డులపై గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రేషన్ బియ్యం పట్టుబడినప్పుడు ఆ బియ్యం ఎక్కడ కొనుగోలు చేశారు. ఎవరెవరు వద్ద కొనుగోలు చేశారు విచారణ చేపట్టి వారి రేషన్ కార్డు రద్దు చేయాలని అధికారులు ఆదేశించారు. ఇలా చేయడం వల్ల రేషన్ బియ్యం పక్కదారి పట్ట కుండా ఉంటాయని, ప్రజలు వినియో గించుకునే అవకాశం ఉంటుంది.

ఘనంగా సావిత్రిబాయి జయంతి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం నందు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలను ఎంఇఒ-1 చక్రే నాయక్, ఎంఇఒ-2 వెంకటసుబ్బయ్యల అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-1 చక్రే నాయక్, ఎంఇఒ-2 వెంకట సుబ్బయ్య, ఏ.పి.ఓ నిరంజన్, సీఆర్పీలు రామాంజనేయులు, మల్లికార్జున, బాబాఫక్రుద్దీన్, రామ్మోహన్, చంద్రకళ, సుహాసిని తదితరులు పాల్గొన్నారు.